పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 25.07.2014

ముఖ్యమంత్రి సహాయ నిధికి కేర్ హాస్పిటల్ యాజమాన్యం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించింది.

కేర్ హాస్పిటల్ చైర్మన్ పద్మశ్రీ డా.సోమరాజు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు రూ.50 లక్షల చెక్కును అందించారు. డా.సోమరాజుకు, ఇతర ఆసుపత్రి నిర్వాహకులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

కాంటినెంటల్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ టి.రఘునాథ రెడ్డి, చైర్మన్ గురు ఎన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రిని కలిశారు.

హైదరాబాద్ లో వైద్య సేవలను విస్తరించే విషయం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. నగర నలుదిక్కుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు రావాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం, ప్రైవేటు రంగం ఒకదానికొకటి తోడుగా వుండి తెలంగాణ రాష్ట్రంలో వైద్య సేవలను మెరుగుపరచాల్సిన అవసరం వుందన్నారు. ఎంత తీవ్రమైన వ్యాధి వచ్చినా హైదరాబాద్‌లోనే దానికి చికిత్స అందే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఆసుపత్రులు అభివృద్ధి చెందాలని సూచించారు. తెలంగాణలోని కొన్ని ఆసుపత్రులు అధునాతన పద్దతుల్లో చికిత్సలు అందిస్తున్నాయని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం కూడా నిర్వహించాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ మాస్టర్ ప్లాన్‌లో వైద్యశాలల ఏర్పాటుపై కూడా ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మెదక్ జిల్లాలో గురువారం జరిగిన ఘోర ప్రమాద సంఘటన పై కూడా ముఖ్యమంత్రి ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు చాలా తక్కువ సమయంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులో వుంటే తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డుకు సమీపంలోనే సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు వచ్చే విధంగా చూడాలని అన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.